TIMES OF VARTHA (16-05-24)f_times of varha main (13-2).qxd 5/16/2024 6:33 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 23 - మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 305 | పేజీలు 05 | వెల : 6/-


# రైతుల పక్షాన జంగ్ సైరన్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభు త్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేం ద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలు కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్ర కటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి..ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం,మోసం చేయడం, దగా చేయడమేనని కెసిఆర్ దుయ్యబట్టారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను ఈ సందర్భంగా అధినేత కెసిఆర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని, ఈవిషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించిందని విమర్శించారు. ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిందని, అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారని మండిపడ్డారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పి ఉంటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసేవాళ్లు అని, ఇప్పటికీ ప్రజలు ఆగ్రహంతోనే ఉన్నారని పేర్కొన్నారు. రైతుబంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, ఆ కారణంగానే రైతాంగ హక్కులను, హామీలను సాధించేందుకే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టిందని కెసిఆర్ స్పష్టం చేశారు.



### కార్యకర్తలు రైతులపక్షాన నిలబడి కొట్లాడాలి

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులపక్షాన నిలబడి కొట్లాడాలని పార్టీ అధినేత కెసిఆర్ పిలుపునిచ్చారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస పుచ్చుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగానికి భరోసా కల్పించేదిశగా నిరసన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ వడ్ల కల్లాలకాడికి బిఆర్ఎస్ శ్రేణులు పోవాలని, రైతులకు అండగా నిలవాలని కెసిఆర్ పిలుపునిచ్చారు. రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పునరుద్ఘటించారు.

మిగతా 4లో..

# వినోదానికి విరామం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత కొన్ని రోజులుగా ప్రేక్షకులు రాకపోవడంతో తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు వెలవెలబోతున్నాయి. తెలంగాణ, ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సింగిల్ స్క్రీన్ థియేటర్స్ ప్రేక్షకులు లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం ఐపీఎల్, ఎ న్నికలు, మండుతున్న ఎండల కారణంగా ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఈ వేసవి సెలవుల్లో పెద్ద సినిమాలు విడుదల కాకపోవడంతో ప్రేక్షకులు థియేటర్స్‌కి రావటం లేదు. పెద్ద సినిమాలు గేమ్ ఛేంజర్, దేవర, కల్కి, ఓజి, పుష్ప 2 ఇలా అన్నీ సెట్స్‌పైనే ఉన్నాయి. పెద్ద సినిమాలు లేకపోవడం, చిన్న సినిమాలకు ప్రేక్షకులు రాకపోవడంతో తెలంగాణ థియేటర్స్ యాజమాన్యం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 450 సింగిల్ స్క్రీన్ థియేటర్స్ ని శుక్రవారం నుంచి పది రోజుల పాటు మూసివేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్ స్క్రీన్ థియేటర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ "సింగిల్ స్క్రీన్ థియేటర్స్ ప్రస్తుతం సరిగ్గా నడవటం లేదు. సినిమా వేస్తే రూ.6,000 నష్టం వస్తోంది, వేయకపోతే రూ.4,000 నష్టంతో సరిపెట్టవచ్చు. అందుకని సింగిల్ స్క్రీన్ థియేటర్లను శుక్రవారం నుంచి పది రోజుల పాటు మూసివేయాలని నిర్ణయించుకున్నాము"అని అన్నారు. అయితే సింగిల్ థియేటర్స్‌లో మాత్రమే కాదు, మల్టిప్లెక్స్ కు కూడా ప్రేక్షకులు అంతగా రావటం లేదు. ఇక తెలంగాణ ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు శ్రీధర్ వంకా మాట్లాడుతూ "ప్రస్తుతం

మిగతా 4లో..

# 14 మందికి పౌరసత్వం



**న్యూఢిల్లీ :** పౌరసత్వ (సవరణ) చట్టం (సిఎఎ) కింద మొదటి సెట్ పౌరసత్వం సర్టిఫికేట్లను బుధవారం 14 మంది వ్యక్తులకు జారీ చేశారు. కేంద్రం నిబంధ నలు రూపొందించిన సుమారు రెండు నెలల అనంతరం ఆ సర్టిఫికేట్ల పంపిణీ జరిగింది. సిఎఎ కింద పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘని స్తాన్‌లలో మతపరమైన కారణాలతో వేధిం పులకు గురైన, 2014 డిసెంబర్ 31 లోపు భారత్‌కు వచ్చిన మైనారిటీలు భారత్‌లో పౌరసత్వం పొందవచ్చు. వారిలో హిందు వుల, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు, క్రైస్తవులు ఉన్నారు. సిఎఎను పార్లమెంట్ ఆమోదించిన నాలుగు సంవత్సరాల అనంతరం మార్చి 11న కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ నిబంధనల నోటిఫికేషన్ జారీ చేసింది. 14 మంది వ్యక్తుల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రాసెస్ చేసిన తరువాత వారు బుధవారం పౌరసత్వం సర్టిఫికేట్లు అందు కున్నారు. కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా వారికి సర్టిఫికేట్లు అందజేశారని అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. కాగా, ఆ పత్రాల పంపిణీ జరిగిన రోజును 'చరిత్రాత్మక దినం'గా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా అభివర్ణిం చారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లలో మతపరమైన వేధింపులు ఎదుర్కొన్నవారి దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ ముగిసిందని ఆయన చెప్పారు. దేశంలో ప్రస్తుతం సాగుతున్న సార్వత్రిక ఎన్నికల నడుమ ఈ పరిణామం చోటు చేసుకున్నది. ఏప్రిల్ 19న మొదలైన ఎన్నికల్లో చివరి ఏడవ విడత పోలింగ్ జూన్ 1న జరుగుతుంది. వోట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది. సిఎఎను 2019 డిసెంబర్‌లో చేయడమైంది. చట్టం చేసిన తరువాత సిఎఎకు రాష్ట్రపతి ఆమోద ముద్ర లభించింది. హోమ్ శాఖ కార్యదర్శి పౌరసత్వం సర్టిఫికేట్లు పంపిణీ చేస్తూ 14 మంది దరఖాస్తుదారులను అభినందించారు. పౌరసత్వ (సవరణ) నిబంధనావళి 2024 లోని విశిష్ట అంశాలను ఆయన వివరిం చారు. సర్టిఫికేట్ల పంపిణీ సమావేశానికి తపాలా శాఖ కార్యదర్శి, ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, భారత రిజిస్ట్రార్ జనరల్, సీనియర్ అధికారులు కూడా హాజరయ్యారు. ఆ మూడు దేశాలలో మతపరమైన వేధిం పులు తట్టుకోలేక పారిపోయి వచ్చిన హిందు, సిక్కు, బౌద్ధ, జైన్, పార్సీ, క్రైస్తవ సోదర సోదరీమణులు భారత పౌరసత్వం పొందసాగారని, దేశ స్వాతంత్ర్యం సమయంలో చేసిన వాగ్దానాన్ని ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని హోమ్ శాఖ మంత్రి అమిత్ షా తెలియజేశారు. 'దశాబ్దా ల పాటు ఇక్కట్లకు గురైన ఆ ప్రజలకు న్యాయం చేకూర్చినందుకు, హక్కులు ఇచ్చినందుకు మోడీజీకి నా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. మోడీ ప్రభుత్వం మీ అం దరికీ సిఎఎ ద్వారా పౌరసత్వం ఇస్తుందని నా శరణార్థి సోదర సోదరీమణులకు హామీ ఇస్తున్నాను' అని ఆయన'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో పేర్కొన్నారు. 'మోడీ గ్యారంటీ వాగ్దానాలు సాఫల్యం

# రేవంత్‌రెడ్డివి 420 హామీలు..



### అధికారంలోకి వచ్చాక దాటవేత ధోరణి

### ఏపీలో కూటమిదే అధికారం: కిషన్‌రెడ్డి

**న్యూఢిల్లీ :** "తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఉద్దేశంతో రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు 420 హామీలిచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై దాటవేసే ధోరణిని అవలంబిస్తోంది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇష్టారీతిన హామీలిచ్చాయి" అని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఇక్కడ తన అధికారిక నివాసంలో మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీపై వ్యక్తిగతంగా రేవంత్ పూనకం పట్టినట్లు విమర్శలు చేశారని, ఈ విధానం సరికాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేసి గెలిచారని, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా రాజ్యాంగం, రిజర్వేషన్ల అంశాల్లో బీజేపీపై తప్పుడు ప్రచారం చేసి తెలంగాణలో గెలవాలని రేవంత్ కుట్ర చేశారని ఆరోపించారు. ఇకనైనా బీజేపీపై బురదజల్లడం ఆపి, హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో పాలన మొదలెట్టకుండానే.. పార్లమెంటు ఎన్నికలు తన పాలనకు పరీక్ష అని రేవంత్ చెప్పారని, పరీక్షలో ఫెయిల్ అయితే ఏం చేస్తారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు కానున్నదని, లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెసలకు ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ మారనుందని చెప్పారు. రాష్ట్రంలో కమల వికాసం ఖాయమని, ఎంపీ ఎన్నికల్లో డబుల్ డిజిట్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి గెలుపు ఖాయమని చెప్పారు. ఏపీలో అల్లర్లపై విలేకరుల ప్రశ్నలకు స్పందిస్తూ.. హింసాత్మక ఘటనల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఏపీ మినహా తెలంగాణ సహా దేశమంతా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. ఏపీలో రెండు పార్టీలు, అభ్యర్థుల మధ్య ఉన్న నిరాశ, నిస్పృహ, పట్టుదలలు అల్లర్లకు కారణం కావొచ్చన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఓటింగ్ శాతం తగ్గడం పట్ల మాట్లాడుతూ.. ఎన్నికలకు రెండ్రోజుల ముందు నియోజకవర్గానికి 20-30 వేల ఓట్లు తొలగించారని, వారం రోజుల ముందు ఓటర్ స్లిప్పుల పంపిణీ చేశాక కూడా ఓట్లు తీసివేశారన్నారు. కావాలనే బీజేపీ అనుకూల ఓటర్లను తీసివేశారని ఆరోపించారు. రిగ్గింగ్ జరిగిన బూత్‌ల వివరాలను సేకరిస్తున్నామని.. అన్ని ఆధారాలతో ఈసీకి ఫిర్యాదు చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.

# సిపిగెట్ నోటిఫికేషన్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తె లంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు, జె ఎన్‌టియుహెచ్, తెలంగాణ మహిళా విశ్వవిద్యా లయాల్లో సంప్రదాయ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి పిజి ప్రవేశ పరీక్ష (సిపిగెట్ -2024) నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 18 నుం చి సిపిగెట్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుంది. జూన్ 17వ తేదీ వరకు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తులు సమర్పించవచ్చు. రూ .500 ఆలస్య రుసుంతో జూన్ 25 వరకు, రూ .2 వేల ఆలస్య రు సుంతో జూన్ 30 వరకు తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. జులై 5 నుంచి సిపిగెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆర్. లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ విసి డి.రవీందర్ యాదవ్, సిపిగెట్ కన్వీనర్ ఐ.పాండురంగారెడ్డిలతో కలిసి బుధవారం విద్యాశాఖ ము ఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం సిపిగెట్ నో టిఫికేషన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ వి. వెంకటరమణ, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, వైస్ ఛాన్సలర్లు మలేశం, గోపాల్‌రెడ్డి,ఒయు రిజిస్ట్రార్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల లో పిజి ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష ని ర్వహించడం విద్యార్థులకు ఎంతో ప్రయోజకరమని వ్యాఖ్యానించారు. సిపిగెట్ ద్వారా మొత్తం 294 కాలేజీల్లో 51 పిజి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఉన్నత విద్యలో తెలంగాణ రా ష్ట్రం దేశ సగటు కంటే అధికంగా ఉన్నదని, ముఖ్యంగా మహిళలు, ఎస్‌సి,ఎస్‌టిలు ఉ న్నత విద్యను అభ్యసిస్తుండటం శుభపరిణా మం అని పేర్కొన్నారు. ఛైర్మన్ లిం బాద్రి మాట్లాడుతూ, ఉస్మానియా, కాకతీయ, శా తవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పా లమూరు, జెఎన్‌టియుహెచ్, తెలంగాణ మ హిళా యూనివర్సిటీల్లోని సంప్రదాయ పిజి కోర్సుల్లో ప్రవేశాలను సిపిగెట్ ద్వారా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒయు విసి ర వీందర్ యాదవ్ మాట్లాడుతూ, ఏ సబ్జెక్టులో డిగ్రీ చదివిన వారైనా .. సోషల్ సైన్సెస్, లాంగ్వేజెస్ కోర్సుల్లో పిజి చేసేలా నిబంధనలు సవరించడం వల్ల ఇంజనీరింగ్, ఇతర సాంకేతిక కోర్సులు చదివిన విద్యార్థులు సైతం సోషల్ సైన్సెస్‌లో ప్రవేశాలు పొందుతున్నారని అన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
16-05-2024


## శ్రీ మద్వీరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములవారి 331 వ ఆరాధనోత్సవాలు జయప్రదం చేయండి

### విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్ర శేఖరా చారి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

కాలజ్ఞాన తత్వవేత్త భవిష్యత్తులో జరగబోయే సంఘట నలను ముందుగానే తన దివ్య దృష్టితో ఊహించి తన కాలజ్ఞానంలో పొందుపరిచిన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 331 వ ఆరాధన మహోత్సవాలను జయప్రదం చేయాలని శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్రశేఖరాచారి విశ్వబ్రా హ్మణ బంధుమిత్రులకు పిలుపునిచ్చారు. శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సజీవ సమాధి చెంది 331 సంవత్సరాలు జరుగుతున్న సందర్భంగా ఈ నెల 17న తెలంగాణ విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన ట్రస్ట్ సౌజన్యంతో ఉప్పల్ భాగాయత్ లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆరాధన మహోత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.అత్యంత వైభవంగా నిర్వహించే ఈ అరుదైన కార్యక్ర మంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి భక్తులు, విశ్వబ్రాహ్మణ సోదరులు రాష్ట్ర నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వెలకుర్తి చంద్ర శేఖరా చారి విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

నూతన సర్వీస్ కనెక్షన్ల విడుదల, ఆటోనగర్ ఎస్ఎస్ నుండి వెలుపడే 11 కెవి సౌత్ అండ్ పార్క్ ఫీడర్,ఎల్బీనగర్ 11 కె.వి ఫీడర్ లో చిన్న నిర్వహణ పనుల కారణంగా నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని ఆటోనగర్ ఏఈ దిలీప్ తెలిపారు. సౌత్ అండ్ పార్క్ 11 కెవి ఫీడర్ పరిధిలో నేటి ఉదయం ఏడు గంటల నుండి ఏడున్నర గంటల వరకు సూర్యోదయ కాలనీ పరిసర ప్రాంతాలలో, ఎల్బీనగర్ 11 కెవి ఫీడర్ పరిధిలో ఉదయం ఎనిమిది గంటల నుండి 8 గంటల 30 నిమిషాల వరకు మల్లికార్జున నగర్, అశోక వెంచర్, ఆగమయ్య నగర్, హైవే కాలనీ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

## డివిజి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం చేసిన యువనేత రామకృష్ణ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ పరిధిలోని వెల్ విషర్ కాలనీకి చెందిన గంగాధర్(53) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. యాదగిరి, జనార్ధన్, మహేష్ తదితరులు ఉన్నారు..

## త్వరలో పేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు

### బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




రేషన్ కార్డు ఉన్నవారికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పా రు.ఇప్పటి వరకు రేషన్ సరుకులుగా బియ్యం, చక్కెర, కొన్ని చోట్ల గోదుమలు ఇస్తున్న సంగతి తెలిసిందే.అయితే వీటితోపాటు మరి కొన్ని సరుకులు అదనంగా ఇస్తామని సీఎం ప్రకటిం చారు. రేషన్ దుకాణాల్లో ఎక్కువ వస్తువులను సబ్సిడీకి పంపిణీ చేయ నున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు ముగియటంతో రాజకీయాలు అయిపో యానని నేటి నుంచి ప్రజాపాలనపై దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా రైతులు, తాగు నీరు, సాగు నీరు, విద్యా ర్థులు తదితర అంశాలపై దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. రైతు రుణమాఫీపై గతంలో ఇచ్చిన హామీని కచ్చితంగా నిలబెట్టుకుంటామని వెల్లడించారు. ఆగస్టు 15 లోపు రైతులకు ఒకే విడతలో రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఆ ధైర్య పడొద్దని ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని వెల్లడించారు. మిల్లర్స్ అక్రమాలు చేస్తామంటే ఉరుకునేది లేదని.. తాట తీస్తామని హెచ్చరించారు. తాము చెప్పిన పంటలకు మద్దతు ధర కచ్చితంగా ఇస్తామన్నారు. ఒక కొత్త రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని కార్డులులేని పేదలకు కార్డులు మంజూరు చేస్తామన్నారు.

## విద్యుత్తు షాక్ తగిలి రైతు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్





కల్లడి గ్రామానికి చెందిన రైతు మృతి చెందిన ఘటన వెలుగు చూసింది.కల్లడి గ్రామానికి చెందిన ఉమ్మెడ చిన్నయ్య(ఉమ్మెడ గంగారెడ్డి)కులం మున్నూరు కాపు, వయస్సు 48 సంత్సరాలు .మృతుడు తన పంటభూమి (పొలం)వద్ద యున్నటువంటి విద్యుత్తు సారాపర డబ్బా రిపేర్ చేయానికివెల్లి,పైనవడ్డ విద్యుత్తు తీగలు చూసుస కోకుండా, డబ్బా ముట్టటముతో విద్యుత్తు షాక్ తగిలి మృతి చెందాడు. మృతునికి భార్య చిన్ననర్సు. ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు యున్నా డని, కూతుళ్ళకు పెండ్లిజరిగిందని కుమారుడు ఇంటర్ చదువుచున్నారని,స్థానికులు తెలిపారు. దినితో కుటుంబములో రోధనలు మిన్నంటాయి.

# ఆటోస్టాండ్‌గా మారిన భువనగిరి ఆర్‌టిసి బస్టాండ్

- భువనగిరి బస్టాండ్ లో హడలెత్తిస్తున్న బైక్ దొంగలు.. జేబు దొంగలు..
- నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహించబడుతున్న వ్యాపారాలు?
- పనిచేయని సిసి కెమెరాలు
- నిమ్మకు నీరెత్తని ఆర్‌టిసి కంట్రోలర్లు మచ్చుకైనా లేని పోలీస్ నిఘా



బస్టాండ్ లో భారత చేసిన ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్లిన దొంగల ఫోటోలు సిసి కేమెరాలలో



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

పుణ్యక్షేత్రాలకు నిలువుగా మారిన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నిత్యం ప్రయాణికులతో కిటకిట లాడుతుంది. సీసీ కెమెరాలు సమర్థవంతంగా పనిచేయక పోవడంతో ద్విచక్ర వాహనాల దొంగలు, జేబు దొంగలు హడలెత్తిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి లక్ష్మీనరసింహస్వామి దేవదర్శనం కోసం, స్వర్ణ గిరిలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి దైవదర్శనం, రేణుక ఎల్లమ్మ దర్శనం, కొల్లపాక లోని చారిత్రాత్మక జైన దేవాలయాలను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు భువనగిరి బస్టాండ్ కుండా ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులతో నిత్యం కిటకిటలాడుతున్న బస్టాండ్ లో జేబు దొంగలు ప్రయాణికులను హడాలెత్తిస్తుంన్నారు.అంతేగాక భువనగిరి బస్టాండ్ ప్రాంగణం ఆటోలతో పాటు ప్రైవేట్ వాహనాలతో పిటికెట్ లాడుతుంది. ఇదే అదునుగా జేబు దొంగలు ప్రయాణికుల జేబులను కత్తిరించుకో ని నిత్యం పలాయానం చిత్తగిస్తున్నప్పటికీ బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న ఆర్టీసీ కంట్రోలర్లు పోలీసులకు ఫిర్యాదు చేసి చర్యలు చేపట్టడంలో విపులమవుతున్నట్లు ప్రయాణికులు ఆరోపి స్తున్నారు. బస్టాండ్ లో కలిగి ఉన్న ఆర్టీసీ క్యాంటీన్ తోపాటు రెస్టారెంట్ ప్రాంగణంలో పార్టీ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలు చాకచక్యంగా అపహరించుకొని పోతున్నప్పటికీ స్థానిక పోలీసులకు ఫిర్యాదులు చేయడంలో ఆర్టీసీ కంట్రో లర్‌లు విఫలమవుతున్నట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆర్‌టిసి ప్రయాణికుల భద్రతే మా కర్తవ్యం అంటూ నినాదా లతో ఓరెత్తిస్తున్న ఆర్టీసీ యాజమాన్యం, బస్టాండ్ ప్రాంగ ణాలను ఆటో స్టాండ్ లుగా మార్చేందుకు కంట్రోలర్లు వారి నుండి ముడుపులు తీసుకొని అనుమతించడంతో నిత్యం ముప్పై నుంచి నలబై వేల మంది ప్రయాణికులతో కిటకిట లాడుతున్న భువనగిరి బస్టాండ్ దొంగలకు నిలయంగా మారుతుంది. ప్రయాణికులుగా ఉచిత బస్సు మహిళా ప్రయాణికులు రద్దీగా బస్సు దిగుతున్న సందర్భాలలో జేబు దొంగలు తమ పనులను పూర్తి చేసుకుంటూ హడాలెత్తి స్తుండగా బస్టాండ్ ప్రాంగణంలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను డూప్లికేట్ తాళంచెలతో ఎంచుకున్న ద్విచక్ర ద్విచక్ర వాహనాలను అపహరించుకుంటూ పోతున్నప్పటికీ పటిష్టమైన చర్యలు చేపట్టే బస్టాండ్ కంట్రోలర్ లు ఉత్సవ విగ్రహాలు లాగా భువనగిరి బస్టాండ్ లో ఉండిపోతున్నారని. గతంలో ఆర్టిసి క్యాంటీన్ వెనుక భాగంలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలు ఎత్తుకుపోయిన ఎత్తుకుపో యిన విషయం తెలిసిందే. అయితే గత వారం రోజులలో రెండు పల్సర్ వాహనాలను ఒకే విధంగా ఎత్తుకోతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో బంధించబడ్డాయి. ఒక ద్విచక్ర వాహనం అయితే జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు కడారి వెంకటేష్ తన పల్సర్ వాహనాన్ని ఆర్టీసీ ప్రాంగణంలో ఉన్న రెస్టారెంట్ మెట్ల కింద ఉంచి తమ వారిని బస్సెక్కించి తిరిగి వచ్చేసరికి దొంగలు అతని వాహనాన్ని ఎత్తుకుపోగా ఈ విషయాన్ని భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదు చేశారు.

### ఇదిలా ఉండగా

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతో మహిళలరద్దీ ఎక్కువ అవడంతో దొంగలు గత మూడు నెలల కాలంలో ముప్పై కి పైగా దొంగతనాలు కేవలం భువనగిరి బస్ స్టేషన్ లో పోలీస్ ఔట్ పోస్ట్ లేకపోవడంతో ఆర్టీసీ కంట్రోలర్ల దృష్టికి తెచ్చి పోలీస ంలకు ఫిర్యాదు చేయకుండా వెళ్ళిపోతున్న ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్లు మాత్రం నిమ్మకు నేరెత్తకుండా ఉండిపోతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ ప్రాంగణంలో ఉన్న వ్యాపార సముదాయాల నుండి అద్దెల రూపంలో ప్రతి నెల లక్షలాది రూపాయిల ఆదాయం వస్తున్నా , ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు కల్పించే సౌకర్యాల పట్ల ప్రదర్శన నిర్లక్ష్య వైఖరి పై ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేగాక భువనగిరి బస్టాండ్లో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ఆర్ఎంఓ పటిష్టమైన చర్యలు చేపట్టాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు డిమాండ్ చేస్తున్నారు. బస్టాండ్ బస్టాండ్ ప్రాంగణంలో జరుగుతున్న దొంగతనాల ను, ద్విచక్ర వాహనాల దొంగతనాలను అరికట్టాలని వినియోగదారుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. భువనగిరి బస్టాండ్ గుండా ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం మెరుగైన వస్తువులు కల్పించాలని వినియోగదారులు సంఘం జిల్లా అధ్యక్షుడు కదారి వెంకటేష్ డిమాండ్ చేస్తున్నారు.

# కార్మికుల కు అండగా ఉంటాం..

### జెసిబి డ్రైవర్ షబ్బీర్ కి న్యాయం చేసిన రవి సింగ్...

### రెండు నెలల వేతనం ఇప్పించిన రవి సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఖాజా గూడ హిల్ లోని జూబ్లీ రెడీమిక్స్ కంపెనీ జెసిబి ఓనర్ నారాయణ రెడ్డి దగ్గర, షబ్బీర్ అనే కార్మికుడు డ్రైవర్ గ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఓనర్ నారాయణ రెడ్డి కావాలని జెసిబి డ్రైవర్ గ పనిచేస్తున్న షబ్బీర్ ని తీసివేయడం జరిగింది... షబ్బీర్ కు జనవరి,ఫిబ్రవరి, రెండు నెలల వేత్తనం 40/-వేల రూపాయలు రావాల్సి ఉండగా ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ ఎండి షబ్బీర్ కు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన జెసిబి ఓనర్ నారాయణ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన జనవరి, ఫిబ్రవరి రెండు నెలల వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ ఎండి షబ్బీర్ కి మొత్తం 40/-వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ ఎండి షబీర్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం సాయిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గండేటి తేజ (50) వృత్తిరీత్యా గీత కార్మికుడు. బ్రతుకు తెరువు నిమిత్తం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మజీద్ పూర్ గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలసి నివసిస్తు న్నాడు. ఈ క్రమంలో రోజు మాదిరిగా తన భార్య గండేటి సంతోష తో కలసి దొడ్డ శాంతి కుమార్ వ్యవసాయ భూమిలో ఉన్న తాటివనంకు వెళ్లి తాటి చెట్ల నుండి తాటికల్లు ముంజలు తీయడానికి ఉదయం 6:30 నిమిషాల సమయంలో తాటి చెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి జారిపడ్డాడు.ఈ క్రమంలో తలకు మెడకు కుడి తొడ పై తీవ్ర గాయాలు కావడంతో ఘటన స్థలంలోనే మృతి చెందడం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి,గండేటి సంతోష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అబ్దుల్లాపూర్మెట్ ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై సునీల్ కుమార్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి యువజన సంఘం చేయూత



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన తూల్ల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి యువజన సంఘం ఆధ్వర్యంలో మృతిని కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి 50కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో తూల్ల కుమారస్వామి, జోగుల కుమారస్వామి, దుప్పెల్లి బాబు, సాతుపెల్లి అయిలయ్య, తూల్ల సంపత్, దుప్పెల్లి అశోక్, జోగుల భాస్కర్, మల్లెపాక కుమారస్వామి, తాంద్ర రాజశేఖర్, సాతుపెల్లి దినేష్, జోగుల సంపత్, మచ్చ రాజు, తాంద్ర ప్రభాకర్, జోగుల రాజు, చిన్నపెల్లి రాజు కుమార్, మంద శ్రీకాంత్ పర్షి, అజేయ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిలపై టీఎస్ఎంసి దాడులను అరికట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ప్రాథమిక వైద్యులపై తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్(టీఎస్ఎంసి) నిర్వహిస్తున్న దాడులను వెంటనే అరికట్టాలని ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ నాయకులు బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జిఓ నెంబర్ 429/1273 ద్వారా ఆర్ఎంపి, పిఎంపి లకు వెయ్యి గంటల శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యుల చే నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన వారికి పరీక్షలు నిర్వహించే సమయంలోనే దురదృష్టవశాత్తు వైఎస్సార్ అకాల మరణం చెందడంతో, శిక్షణ కార్యక్రమం అర్ధరాంతరంగా నిలిచిపోయిందని, అనంతరం ఎగిసి పడిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి, పిఎంపీ లు కీలక పాత్ర పోషించి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు తోడ్పాటు అందించారన్నారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్ఎంపి పిఎంపీ లకు గుర్తింపు ఇస్తామని, వారికి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని మాట ఇచ్చి, మేనిఫెస్టోలో సైతం పొందుపరిచి, ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇచ్చిన హామీని మరిచిందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సైతం ఆర్ఎంపి, పిఎంపి లు మద్దతు తెలిపారని, కాంగ్రెస్ పార్టీ సైతం తన మేనిఫెస్టో లో ఆర్ఎంపి, పిఎంపి లకు శిక్షణ అందించి, గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, ఆర్ఎంపి, పిఎంపి లోపై టిఎస్ఎంసి దాడులను నిలువరించి, ఆర్ఎంపి, పిఎంపి లకు శిక్షణ నిర్వహించి, గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగు రవీందర్, అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్, కోశాధికారి ఆయిల్ల లక్ష్మణ్, సభ్యులు మంద తిరుమల్ రెడ్డి, టి రవికుమార్, ఆర్ వెంకటేశం, మతీన్ ఖాన్, గోనె సత్యం, జె రవి, సిహెచ్ పోషం, మెరుగు సత్యనారాయణ, ఎస్ రవీందర్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (16-05-24)f_times of varha main (13-2).qxd 5/16/2024 6:33 AM Page 3



# వర్ధన్నపేట ప్రగతిని దేశానికి చాటాలి

**సెంట్రల్ టీమ్ కు అన్ని విధాల సహకరించాలి**

**సాధించిన ప్రగతి నివేదికలు సమర్పించాలి**

**ఇల్లంద సమీక్షా సమావేశంలో డిఆర్డిఎ, డిఆర్డిఓ కౌసల్యాదేవి**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల ప్రగతిని దేశానికి చాటి చెప్పేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఆర్డిఎ డిఆర్డిఓ కౌసల్యాదేవి సూచించారు. మంగళవారం మండలంలోని ఇల్లందలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈజీఎస్, సెర్ప్ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం సెంట్రల్ టీం సందర్శన నిమిత్తం ప్రణాళికల రూపొందించి, ఎలాంటి సందేహాలకు అవకాశం లేకుండా పూర్తిస్థాయి ప్రగతి నివేదికలతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సెర్ప్ ఉద్యోగుల సమన్వయ సహకారంతో ఉపాధి హామీ పనుల ప్రగతిని జాతీయస్థాయిలో చాటిచెప్పి తగిన గుర్తింపు పొందేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఇల్లందలో పనిచేస్తున్న సిబ్బంది సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం డిఆర్డిఓ కౌసల్య దేవిని గ్రామైక్య సంఘాల ప్రతినిధులు సహాయకులు సెర్ప్ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమీక్ష సమావేశంలో వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఓ ధనలక్ష్మి, ఏపీవో నాగేశ్వరరావు, ఏపీఎం వేణు, సిబ్బంది గోలి కొమురయ్య, రమేష్, సురేష్, వివో ప్రతినిధులు తూళ్ల శ్రావణి, స్వప్న, రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక, వివోఏలు కత్తి స్రవంతి, తక్కలపల్లి పద్మావతి, ఆకుల స్రవంతి, గ్రామపంచాయతీ కారోబార్ రాజు, చోటే మియా, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా వాహన తనిఖీలు

**పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జే.ఝాన్సీ**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



వాహన దారులు మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని చిన్న గుడూరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జే.ఝాన్సీ అన్నారు. శనివారం చిన్న గూడూరు నుంచి మహబూబాబాద్ ప్రధాన రహదారిలో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై ఝాన్సీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. వస్తువులు రవాణా చేసే వాహనాలలో మనుషులను ఎక్కించడటం నిషేదమని గూడ్స్ వాహనాలలో మనుషులను రవాణా చేయటం వల్ల వాహన ప్రమాదాలు జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉంటాయని వివరించారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రయాణం సురక్షితంగా సాగుతుందన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తద్వారా రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. వాహన దారులు తమ వెంట వాహనాలకు సంభందించిన పత్రాలు తీసుకురావాలన్నారు. అతి వేగం ప్రమాదాలకు కారణం కావచ్చునని కావున ప్రతి వాహన దారుడు నిర్దేశించిన వేగం కంటే ఎక్కువ వేగంగా వెళ్లరాదని సూచించారు. దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మద్యానికి బానిసలైతే కుటుంబాలు నాశనమవుతాయని తెలిపారు. మద్యం, వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సోమన్న మంగ్యా నాయక్,నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## వికసించిన మే పుష్పం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




మే నెల వచ్చేయడంతో ఆ పుష్పం విరబూసింది. సాధారణంగా ఏప్రిల్ చివరి మాసంలో మొగ్గ తొడిగి మే మొదటి వారంలో పువ్వుగా మారడం ఈ మొక్కకున్న ప్రత్యేకత. అందుకే దీనికి మే పుష్పం అనే పేరు. సరిగ్గా మే నెల 15వ తేదీ బుధవారం బోధన్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో నాగభూషణం సుజాత నివాసంలో విరబూసింది. సంవత్సరానికి ఒకసారి మాత్రమే పూసే పూలమొక్కలను తాను గత పదేళ్లుగా పెంచుతున్నానని సుజాత తెలిపారు.

## హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ కు పలువురు యువకులు రక్తదానం చేశారు. బుధవారం బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు కు హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు చిత్రాల చిన్న ప్రమోద్ కుమార్ ఆధ్వర్యం లో పలువురు యువకులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా చిత్రాల ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వ కొరత ఉన్న దృష్ట్యా బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థను సంప్రదించడంతో పలువురు యువకులతో రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా పలువురు యువత రక్తదానానికి ముందుకు రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సాకేత్ వర్మ, నిఖిల్,ప్రమోద్, మహేందర్,సాత్విక్,భాను, ప్రదీప్,నిఖిల్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఏడాదిగా కొనసాగుతున్న ఐదు రూపాయలకే భోజనం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



తూము శివమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఐదు రూపాయలకే భోజన సౌకర్యం ఏడాది కాలంగా నిరంతరంగా కొనసాగుతుంది. బోధన్ మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు తూము పద్మావతి- శరత్ రెడ్డి ల ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చడానికి తూము శివమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పట్టణంలోని సరస్వతి నగర్ లో 2023 సంవత్సరం మే 14న ప్రారంభించడం జరిగింది. అప్పటి నుండి ప్రతి రోజు మధ్యాహ్నం 12 నుండి2-30 వరకు 5రూపాయలకే భోజనం అందిస్తున్నారు.

## నేడే ఎడపల్లి మండల సర్వసభ్య సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ అధ్యక్షతన ప్రారంభం కానున్నదని, ఈ సమావేశంలో విద్య, వ్యవసాయ, విద్యుత్తు, గ్రామీణ త్రాగునీటి సరఫరా మరియు మురుగునీరు శాఖ, పంచాయతీ ఇంజనీరింగ్ శాఖ, నీటి పారుదల శాఖ, ఆరోగ్యశాఖ,రోడ్లు భవనాల, పశుసంవర్ధక శాఖ, పౌర సరఫరాలు తదితర శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈసర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు, ఎంపిటిసిలు, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు హాజరుకావాలని కోరారు.

## స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

డిచ్పల్లిలోని సీఎంసీ కళాశాలలో పోల్డ్ ఈవీఎం లను భద్రపర్చిన స్ట్రాంగ్ రూంలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో పోలింగ్ ముగిసిన అనంతరం బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటింగ్ యంత్రాలను సీఎంసీలో భద్రపర్చగా, కలెక్టర్ ఒక్కో స్ట్రాంగ్ రూంను సందర్శిస్తూ వాటికి వేసిన సీళ్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం లు, వాటి పరిసరాలలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను గమనించారు. నిరంతరం నిఘా కోసం అమర్చిన క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాల పనితీరు, వాటి ద్వారా కొనసాగిస్తున్న పర్యవేక్షణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.





## 14 మందికి పౌరసత్వం

(మొదటి పేజీ తరువాయి)..

చేసే గ్యారంటీ' అని అమిత్ షా అభివర్ణించారు. దరఖాస్తు పత్రం, జిల్లా స్థాయి కమిటీ (డిఎల్‌సి) దరఖాస్తులను ప్రాసెస్ చేసే విధానాన్ని, రాష్ట్ర స్థాయి సాధికార కమిటీ (ఎస్‌ఎల్ఇసి) స్క్రూటినీ, పౌరసత్వం మంజూరు విధానాన్ని సిఎఎ నిబంధనలు సూచిస్తున్నాయి. నిర్దేశిత అధికారులుగా తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్లు, లేదా సూపరింటెండెంట్ల సారథ్యంలోని డిఎల్‌సిలు దరఖాస్తుదారులతో విధేయత ప్రమాణం చేయించాయి. నిబంధనల ప్రకారం ప్రాసెస్ చేసిన తరువాత డిఎల్‌సిలు దరఖాస్తులను డైరెక్టర్ (సెన్సస్ ఆపరేషన్) సారథ్యంలోని ఎస్‌ఎల్ఇసికి పంపాయి. దరఖాస్తు ప్రాసెసింగ్‌ను పూర్తిగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా జరిపారు. ఢిల్లీ డైరెక్టర్ (సెన్సస్ ఆపరేసన్) నేతృత్వంలని ఢిల్లీ సాధికార కమిటీ సముచిత స్క్రూటినీ తరువాత 14 మంది దరఖాస్తుదారులకు పౌరసత్వం మంజూరు చేయాలని నిర్ణయించింది. తదనుగుణంగా డైరెక్టర్ (సెన్సస్ ఆపరేషన్) ఆ దరఖాస్తుదారులకు సర్టిఫికేట్లు మంజూరు చేసినట్లు అధికార ప్రతినిధి తెలియజేశారు. 2019లో సిఎఎను ఆమోదించడం దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిరసనలకు దారి తీసింది. ఆందోళనకారులు దానిని'వివక్షపూరితం'గా పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో సిఎఎ వ్యతిరేక నిరసనల్లో లేదా పోలీస్ చర్యలో వంద మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. సిఎఎ ఈ దేశ చట్టం కనుక దీని అమలును ఏ ఒక్కరూ అడ్డుకోజాలరని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రజలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

## వినోదానికి విరామం

(మొదటి పేజీ తరువాయి)..



మంచి సినిమాలు లేకపోవటం వలన ప్రేక్షకులు థియేటర్స్ కి రావటం లేదు. సింగిల్ స్క్రీన్ థియేటర్స్ లో ప్రేక్షకులు కొంతమంది వచ్చినా, వాళ్ళ కోసం ఏసి నడపాల్సి వస్తోంది.దీంతో కరెంట్ బిల్లులు చాలా ఎక్కువగా వస్తుండటంతో తట్టుకోలేక కొన్ని రోజులపాటు థియేటర్స్ మూసి ఉంచాలని నిర్ణయించాం"అని తెలిపారు.

**అందరితో చర్చించి నిర్ణయం తీసుకోవాలి :**

తెలంగాణా ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ఉన్నట్లుండి శుక్రవారం నుంచి పది రోజుల పాటు థియేటర్స్‌ను మూసివేసేందుకు నిర్ణయించడం షాక్‌కు గురిచేసిందని సీనియర్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ నట్టి కుమార్ అన్నారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "థియేటర్లలో ఆక్యుపెన్సీ తగినంత లేని కారణంగా థియేటర్స్ ను బంద్ చేస్తున్నట్లు ఆ అసోసియేషన్ వారు చెబుతున్నారు. జూన్ 27వ తేదీన కల్కి సినిమా రిలీజ్ అయ్యేంతవరకు వరకు చిన్న సినిమాల రిలీజ్‌లే ఉన్నాయి. నేను అడిగేది ఒక్కటే మీరేలా ఒక్కరే నిర్ణయం తీసుకుంటారు. నోటీస్ పీరియడ్ అనేది ఉంటుంది కదా.అలాగే ఫిలిం ఛాంబర్, నిర్మాతల మండలి వంటి వాటితో చర్చించి, నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది"అని అన్నారు.

## చెట్లను నరుకుతున్న వ్యక్తులను అడ్డుకున్న గ్రామస్తులు







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రోడ్డుప్రక్కన గల చెట్లను నరుకుతున్న వ్యక్తులను అడ్డుకొని అనుమతులు లేకుండా ఎలా నరుకు తున్నారంటూ గ్రామస్తులు అడ్డుకున్న ఘటన ఎడపల్లి మండలంలోని మంగల్పహాడ్ గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మంగల్ పహాడ్ గ్రామ శివారులో ఎడపల్లి-మంగల్ పహాడ్ ప్రధాన రహదారి ప్రక్కన గల పెద్ద పెద్ద చెట్లను కొందరు వ్యక్తులు నరకడం చూసిన మంగల్పహాడ్ గ్రామస్తులు అడ్డుకొని అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నించారు. తమకు సర్పంచ్ తెలుసు, ఎంపీటీసీలు తెలుసంటూ సదరు వ్యక్తులు సమాధానం ఇవ్వడంతో అనుమానం వచ్చిన గ్రామస్తులు రోడ్లు భవనాలు బోధన్ సబ్ డివిజనల్ అధికారికి ఫోన్ ద్వారా సంప్రాదించారు.దీంతో సదరు అధికారి అన్ని అనుమతులు ఉన్నాయి. మీకు ఏదైనా కావాలంటే మరుసటి రోజు తమ ఆఫీసుకు రావాలంటూ కోపోద్రిక్తుడై సమాధానమిచ్చారని గ్రామస్తులు తెలిపారు. సదరు అధికారి తీరు చూస్తుంటే కలప వ్యాపారులతో కుమ్మక్కై చెట్లను నరికేందుకు ఎలాంటి అనుమతులుఇవ్వలేదని స్పష్టం అవుతున్నదని కలప వ్యాపారులకు అధికారులు కొమ్ముకాస్తూ అక్రమ కలప వ్యాపారంకు తమ సహకారం అందిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైన జిల్లాస్థాయి అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
16-05-2024


# అభివృద్ధి అంశాలపైనే మాట్లాడండి

**ఇతర విషయాల ప్రస్తావన వద్దు**

**ప్రధాని మోడీకి ఖర్గే సూచన**

**4 దశల తరువాత పటిష్ఠ స్థితిలో ప్రతిపక్ష కూటమి**

**మోడీకి వీడ్కోలుకు జనం సిద్ధంగా ఉన్నారు**



**లక్నో :** ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రచార సభల్లో ఇతర అంశాల గురించి కన్నా అభివృద్ధి వ్యవహారాల గురించి మాట్లాడాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం సూచించారు. 'మటన్ చికెన్, హిందు ముస్లిం ' ఆయన పదాలని, తమవి కాదని ఖర్గే అన్నారు. హిందు ముస్లిం అంశాల ప్రస్తావనను తాను ప్రారంభిస్తే ప్రజా జీవితానికి తాను అర్హుడను కానని ప్రధాని మోడీ 'న్యూస్ 18' ఇంటర్వ్యూలో చెప్పిన తరువాత ఖర్గే ఆ వ్యాఖ్యలు చేశారు. సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) చీఫ్ అఖిలేశ్ యాదవ్‌తో కలసి విలేకరుల గోష్ఠిలో ఖర్గే మాట్లాడుతూ, 'గడచిన పది సంవత్సరాలోల తాను చేసిన కృషిపై ప్రదాని ఎందుకు వోట్లు అడగడం లేదు' అని ప్రశ్నించారు. హిందు, ముస్లిం మధ్య తాను ఎన్నడూ వివక్ష ప్రదర్శించలేదన్న ప్రధాన మోడీ ప్రకటనకు ఖర్గే స్పందిస్తూ, 'ప్రధాని మటన్, బీఫ్, చికెన్, చేపలు, మంగళసూత్రం గురించి మాట్లాడలేదా? ఆ పదాలు నావి కావు ఆయనవి (ప్రధానివి)' అని అన్నారు. 'ఆ విషయాలు వదలివేసి, మీరు చేసిన కృషి గురించి ప్రజలకు చెప్పి, దానిపై వోట్లు అడగండి. మేము కాకుండా వారు మటన్ చికెన్ గురించి మాట్లాడుతుంటారు' అని ఖర్గే పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల నాలుగు దశల అనంతరం ప్రతిపక్ష ఇండియా కూటమి పటిష్ఠ స్థితిలో ఉందని, ప్రధాని మోడీకి వీడ్కోలు పలికేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఉద్ఘాటించారు. 'దేశంలో నాలుగు విడతల పోలింగ్ ముగిసింది. ఇండియా కూటమి అత్యంత పటిష్ఠ స్థితిలో ఉంది. నరేంద్ర మోడీకి వీడ్కోలు పలికేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పూర్తి నమ్మకంతో చెప్పగలను. ఇండియా కూటమి జూన్ 4న కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నది' అని ఖర్గే స్పష్టం చేశారు. తమ కూటమి ఉత్తర ప్రదేశ్‌లోని 80 సీట్లలో 79 గెలుచుకుంటుందని ఎస్‌పి చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. 'ఇండియా కూటమి ఉత్తర ప్రదేశ్‌లో 79 సీట్లు గెలచుకుంటుంది. అది కేవలం ఒక సీటు 'క్యోటో'పై పోటీలో ఉంది' అని అఖిలేశ్ యాదవ్ చెప్పారు. ప్రధాని పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిని ఉద్దేశించి అఖిలేశ్ అలా అన్నారు. వారణాసిని జపాన్‌లోని రమణీయమైన క్యోటో వలె అభివృద్ధి చేస్తామని ప్రధాని, బిజెపి నుంచి ప్రకటనలు వచ్చాయి. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే అది రాజ్యాంగాన్ని మారుస్తుందని కూడా ఖర్గే ఆరోపించారు.

# మెప్మా ఆర్పి పై దురుసుగా ప్రవర్తించిన బిజెపి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

**ఉద్యోగులను బానిసలుగా భావించడం ఈ ఎమ్మెల్యేకు పరిపాటి అయింది**

**ఎమ్మెల్యే దూకుడు తత్వంతోనే ఓ మహిళా ఉద్యోగి రోడ్డున పడింది**

**మహిళా ఉద్యోగిని కించపరిచే సంస్కారం బిజెపి ఎమ్మెల్యేకే చెందుతుంది**

**ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ


ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న ఆర్మూర్ మెప్మా ఆర్పి గంగామణిపై దురుసుగా ప్రవర్తించిన ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పై ఎన్నికల అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఎన్నికల విధులను ఆటంకపరుస్తూ బాధ్యత కలిగిన ఎమ్మెల్యే ఈ విధంగా వ్యవహరించడం పట్ల, ఉద్యోగులను తమ బానిసలుగా భావించడం బిజెపి ఎమ్మెల్యేలకు పరిపాటిగా మారిపోయిందని విమర్శించారు. పైడి రాకేష్ రెడ్డి దూకుడు తత్వం వల్ల ఒక మహిళ ఉద్యోగం కోల్పోయి రోడ్డున పడ్డారని, దీనికి పైడి రాకేష్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ ఒక్క ఉద్యోగం



ఇవ్వని బిజెపి, విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల ఉద్యోగాలను ఊడబీకడమే ఆనవాయితీగా పెట్టుకున్నారని అన్నారు. మహిళ ఆత్మ గౌరవాన్ని కించపరచడం పట్ల, మహిళల పట్ల బిజెపి ప్రజా ప్రతినిధులకు ఉన్న గౌరవం ఎలాంటిదో అని ఈ ఘటన వల్ల అర్థం అయిందని అన్నారు. మెప్మా ఆర్పి గంగామణికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# స్లొవేకియా ప్రధానిపై కాల్పులు

బ్రటిస్లా : గని తవ్వకాలు ఎక్కువగా జరిగే హండ్‌లోవా నగరంలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగా బుధవారం స్లొవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో (స్మెర్)పై కాల్పులు జరిగాయని డెన్నిక్ ఎన్ డైలీ న్యూస్ వెల్లడిం చింది.సమావేశాలు జరుగుతున్న కల్చరల్ హౌస్ వెలుపల ప్రధానిపై ఒక వ్యక్తి కాల్పులు జరిపాడు.ఆ భవనం వెలుపల ప్రధాని తన మద్దతుదారులతో మాట్లాడుతుంటే ఈ సంఘటన జరిగింది.పలుసార్లు తుపాకీ మోతలు వినిపించాయని పేర్కొంది.వెంటనే ఫికో నేలపై పడిపోయారని,దాంతో అధికారులు సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్ళారని తెలిపింది.కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఈ కాల్పుల కారణంగా బ్రటిస్లావాలో పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ లూబోస్ బాల్హా పార్లమెంట్ సమావేశాన్ని రద్దు చేశారు. ఈ కాల్పులకు ప్రతిపక్షమే కారణమని బాల్హా విమర్శించారు. ''ఇది మీ తప్పే' అని ఆయన ప్రతిపక్షంతో అన్నారు.పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ బిల్లుపై బుధవారం ఎంపీలు చర్చిస్తున్నారు. అధ్యక్షుడు జుజనా కపుటొవియా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. నాలుగుసార్లు ప్రధానిగా చేసిన ఫికోపై దారుణంగా దాడి జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనతో తాను తీవ్రంగా దిగ్భ్రాంతి చెందానని వ్యాఖ్యానించారు.





# పంజాబ్ మురిసింది



## రాజస్థాన్‌పై 5 వికెట్లతో గెలుపు

**ఛేదనలో శామ్ కరన్ అర్ధ సెంచరీ**

**రాజస్థాన్ 144/9, పంజాబ్ 145/5**

పంజాబ్ కింగ్స్ మురిసింది. రాజస్థాన్ రాయల్స్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 145 పరుగుల ఛేదనలో కెప్టెన్ శామ్ కరన్ (63 నాటౌట్, 41 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీతో చెలరేగాడు. ప్రభుసిమ్రన్ సింగ్ (6), జానీ బెయిర్‌స్టో (14), శశాంక్ సింగ్ (0), సహా రోసో (22) నిరాశపర్చగా పంజాబ్ 48/4తో కష్టాల్లో పడింది. జితేశ్ శర్మ (22), ఆషుతోశ్ (17 నాటౌట్) తోడుగా కరన్ ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. మరో ఏడు బంతులు ఉండగానే లాంఛనం ముగించాడు. రియాన్ పరాగ్ (48, 34 బంతుల్లో 6 ఫోర్లు), అశ్విన్ (28, 19 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), సంజు శాంసన్ (18, 15 బంతుల్లో 3 ఫోర్లు) రాణించటంతో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 144 పరుగులు చేసింది.

**ఆదుకున్న రియాన్ :**

టాస్ నెగ్గిన రాజస్థాన్ రాయల్స్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. రాజస్థాన్ రాయల్స్ తన చివరి రెండు ఆతిథ్య మ్యాచులను గువహటిలో ఆడేందుకు రంగం సిద్ధం చేసుకుంది. కానీ కొత్త వేదిక రాయల్స్‌కు పెద్దగా కలిసి రాలేదు. భీకర ఫామ్‌లో ఉన్న బ్యాటర్ జోశ్ బట్లర్ స్వదేశం వెళ్లిపోవటంతో రాజస్థాన్ రాయల్స్ టాప్ ఆర్డర్ కాస్త బలహీనపడింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4) నాలుగు బంతుల్లో 4 పరుగులకే వికెట్ కోల్పోయాడు. కొత్త ఓపెనర్ టామ్ (18) కాసేపు క్రీజులో నిలిచినా 23 బంతుల్లో 18 పరుగులకే పరిమితం అయ్యాడు. కొత్త బంతితో శామ్ కరన్ (2/24), అర్షదీప్ సింగ్ (1/31) నిప్పులు చెరగటంతో పవర్‌ప్లేలో రాజస్థాన్ రాయల్స్ 38/1 పరుగలే చేసింది. కెప్టెన్ సంజు శాంసన్ (18, 15 బంతుల్లో 3 ఫోర్లు) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేదు. ఈ సమయంలో లోకల్ స్టార్ రియాన్ పరాగ్ (48) మెప్పించాడు. రవిచంద్రన్ అశ్విన్ (28)తో కలిసి కీలక భాగస్వామ్యం నమోదు చేశాడు. ఆరు ఫోర్లతో మెరిసిన రియాన్ పరాగ్ 48 పరుగులు సాధించాడు. కీలక బ్యాటర్లు ధ్రువ్ జురెల్ (0), రోవ్‌మాన్ పావెల్ (4) సహా ఫెరీరా (7) నిరాశపరిచారు. ఆఖర్లో ట్రెంట్ బౌల్ట్ (12) రెండు ఫోర్లతో మెరిశాడు. 20 ఓవర్లలో 9 వికెట్లకు రాజస్థాన్ రాయల్స్ 144 పరుగులే చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో శామ్ కరణ్, హర్షల్ పటేల్ సహా స్పిన్నర్ రాహుల్ చాహర్ రెండేసి వికెట్లతో రాయల్స్ బ్యాటర్ల దూకుడుకు ముకుతాడు వేశారు.



# రైజర్స్‌కు సవాల్

**నేడు గుజరాత్ టైటాన్స్‌తో ఢీ**

**ప్లే ఆఫ్స్ బెర్త్ వేటలో సన్‌రైజర్స్**

హైదరాబాద్

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 17వ సీజన్‌లో గ్రూప్ దశలో చివరి రెండు మ్యాచులకు సిద్ధమైంది. గ్రూప్ దశలో 12 మ్యాచుల్లో ఏడింట విజయాలు సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ చివరి రెండు మ్యాచులను సొంతగడ్డ ఉప్పల్‌లో ఆడనుంది. ప్లే ఆఫ్స్ రేసులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పోటీపడుతున్న ఇతర జట్లు గ్రూప్ దశలో ఒకే మ్యాచ్ ఆడాల్సి ఉండగా.. పాట్ కమిన్స్ సేన మాత్రమే రెండు మ్యాచుల్లో ఆడనుంది. దీంతో చివరి రెండు మ్యాచుల్లోనూ విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ బెర్త్‌తో పాటు క్వాలిఫయర్ 1 మ్యాచ్‌లో ఆడటంపై సన్‌రైజర్స్ హైదరాబాద్ కన్నేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ నేడు ఉప్పల్ వేదికగా జరుగనుంది.

**ఆ ఇద్దరిపైనే ఫోకస్ :**

సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి భారీ స్కోరుపై గురిపెట్టింది. పవర్‌ప్లేలోనే మ్యాచ్‌ను లాగేసుకునే వ్యూహంతో బరిలోకి దిగుతుంది. ఓపెనర్లు ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మలపైనే నేడు ఫోకస్ ఉండనుంది. ఈ ఇద్దరు 300 స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు పిండుకుంటున్నారు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి సన్‌రైజర్స్ స్కోరు మూడెంకలు తాకుతోంది. గత మ్యాచ్‌లో 167 లక్ష్యాన్ని 9.4 ఓవర్లలోనే ఊదేసిన ఓపెనర్లు నేడు అదే ఆత్మవిశ్వాసంతో క్రీజులోకి రానున్నారు. ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ ప్రదర్శన సన్‌రైజర్స్‌కు కీలకం కానుంది. మిడిల్ ఆర్డర్‌లో హెన్రిచ్ క్లాసెన్ తనదైన షో చూపించాల్సిన సమయం వచ్చింది. నితీశ్ కుమార్ రెడ్డి, అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్‌లు సైతం మంచి ఫామ్‌లో ఉండటం సన్‌రైజర్స్‌కు అదనపు బలం. కెప్టెన్ పాట్ కమిన్స్ మిడిల్ ఓవర్లలో బౌలింగ్ భారం మోస్తుండగా.. కొత్త బంతితో భువనేశ్వర్ కుమార్, డెత్ ఓవర్లలో టి. నటరాజన్‌లు సన్‌రైజర్స్‌కు కీలకంగా మారారు.

**ఒత్తిడి లేకుండా :**

అహ్మదాబాద్‌లో కోల్‌కతతో మ్యాచ్ వర్షార్పణం కావటంతో గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్ ఆశలు ఆవిరయ్యాయి. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో ఒత్తిడి లేకుండా టైటాన్స్ బరిలోకి దిగుతుంది. కొంతమంది కీలక ఆటగాళ్లు నేటి మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. దీంతో యువ ఆటగాళ్లకు అవకాశం దక్కే అవకాశం ఉంది. సన్‌రైజర్స్‌ను గత మ్యాచ్‌లో టైటాన్స్ పేసర్లు, స్పిన్నర్లు కట్టడి చేశారు. కానీ ఇప్పుడు సన్‌రైజర్స్ బ్యాటర్లు మరింత భయంకర ఫామ్‌లో ఉన్నారు. సన్‌రైజర్స్ మాజీ ఆటగాళ్లు రషీద్ ఖాన్, కేన్ విలియమ్సన్‌పై టైటాన్స్ భారీగా ఆశలు పెట్టుకుంది. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ సహా డెవిడ్ మిల్లర్, రాహుల్ తెవాటియ రాణిస్తే టైటాన్స్ గట్టి పోటీ ఇచ్చేందుకు చాన్స్ ఉంది. మోహిత్ శర్మ, నూర్ అహ్మద్ బంతితో టైటాన్స్‌కు కీలకం కానున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 16-05-2024




# ఖడ్గమృగం తెచ్చి... నన్ను సొంతం చేసుకోండి

## నటి అనుపమ పరమేశ్వరన్ ఆఫర్

మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ బంపరాఫర్ ఇచ్చింది. తనకు ఒక ఖడ్గమృగాన్ని తెచ్చి బహుమతిగా ఇస్తే మీ సొంతం అయిపోతానని చెప్పేసింది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎందుకంటే అనుపమ లాంటి అమ్మాయి ఆఫర్ ఇస్తే ఎవరు కాదంటారు చెప్పండి. కచ్చితంగా ఆ గిఫ్ట్ కొనిచ్చేస్తారుగా. ఇంతకీ అనుపమ ఏం చెప్పింది? అసలేం జరిగింది? మలయాళ 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన అనుపమ.. 'అఆ' మూవీతో టాలీవు డ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శతమానం భవతి', 'హలో గురు ప్రే మ కోసమే', 'కార్తికేయ 2' తదితర చిత్రాలు చేసింది. రీసెంట్‌గా రవితేజ 'ఈగల్'లో కీలక పాత్రలో కనిపించింది. ఈమె సూపర్ హాట్‌గా నటించిన 'టిల్లూ స్క్వేర్' త్వరలో థియేటర్లలోకి రానుంది. సినిమాల సంగతి పక్కన బెడితే సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటే అనుపమ.. అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఓ ఖడ్గమృగం పిల్లకి సంబ ంధించిన ఓ వీడియోని పోస్ట్ చేసి, దీన్ని ఎవరైనా తనకు బహుమతిగా ఇస్తే తను వాళ్ల సొంతమైపోతానని చెప్పింది. అంటే డేటింగ్ లేదా పెళ్లి చేసుకుంటానని ఫన్నీగా చెప్పింది. ఇప్పుడీ క్యాప్షన్‌పై ఫన్నీ కామెంట్స్ వస్తున్నాయి.



# గేమ్‌ఛేంజర్ విడుదలలో మరింత ఆలస్యం

ట్రిపుల్ ఆర్ సినిమాతో ఇంటర్నేషనల్ వైడ్‌గా క్రేజ్ తెచ్చుకున్న హీరో రామ్ చరణ్ తన తరువాతి సినిమాని సెన్సేషనల్ డైరక్టర్ శంకర్ గేమ్ ఛేంజర్‌తో వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ నటిస్తున్నారు. చాలా కాలంగా షూటింగ్ జరపుకుంటున్న ఈ సినిమా ఒకనొక టైంలో 2024 సంక్రాంతికి రిలీజ్ చేస్తారని ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూశారు. అంతేకాదు ఈ సినిమా గురించి అప్డేట్స్ ఇవ్వకుంటే..ఆత్మహత్య చేసుకుంటా అంటూ బెదిరింపు లేఖలు కూడా దర్శనం ఇచ్చాయి. అయితే డైరక్టర్ శంకర్‌కు ఉన్న డిమాండ్స్ మేరకు షూటింగ్ ఇబ్బందులు, ఇంకా కొన్నిటెక్నీకల్ కారణాల వల్ల సంక్రాంతికి రిలీజ్ కాకపోడంతో పాటు ఎలాంటి అప్డేట్ కూడా ఇవ్వలేదు. దీంతో గేమ్ ఛేంజర్ రిలీజ్ ఎప్పుడనే విషయాన్ని మూవి టీమ్ సస్పెన్స్‌లో ఉంచుతూ.. షూటింగ్ మీద పోకస్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా రాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో మేకర్స్ అఫిసియల్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది. అయితే,అక్టోబర్‌లో దసరా కనుకగా రిలీజ్ చేస్తారని చరణ్ ఫ్యాన్స్ అశపడ్డారు. కానీ, ఇప్పుడు అది కూడా కష్టంగా మారిందని తెలుస్తుంది. ఎందుకంటే దసరాకి ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమా వస్తుండటంతో గేమ్ చేంజర్ మూవీని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేయాలనీ డిసైడ్ అయినట్లు సమాచారం. డైరెక్టర్ శంకర్..కమల్ హాసన్ ఇండియాన్ 2 కూడా తెరకెక్కిస్తుండటంతో..గేమ్ చేంజర్ లేట్ కు అసలైన కారణం అని తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ వరల్డ్ వైడ్ గా ఫేమస్ అయిన చరణ్..తనదైన కోణంలో సినిమాలు తీసే శంకర్ కలిసొచ్చే ఈ సినిమా ఇండస్ట్రీ ఆల్ టైం హిట్ గా చూడాలనేది ఫ్యాన్స్ కోరిక. ఈ సినిమాను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తుండగా..బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ మూవీలో అంజలి, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.యస్ యస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.




# పోచర్ వెబ్‌సీరిస్ చూసి మహేశ్ బాబు ఎమోషనల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నిర్మాతగా మారి తెరకెక్కించిన తాజా వెబ్ సిరీస్ 'పోచర్'. ఈ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి అలియా భట్ నిర్మించింది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వెబ్ సిరీస్ చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు 'పోచర్'పై ప్రశంసల వర్షం కురిపించాడు. ఎవరైనా ఏనుగులను అలా ఎలా చంపగలరు. వారికి మానవత్వం లేదా? అలా చేస్తున్నప్పుడు వారి చేతులు వణకడం లేదా? ఈ క్రైమ్-థ్రిల్లర్ చూస్తున్నప్పుడు నా మైండ్ లో ఇవే ప్రశ్నలు తిరుగుతూ ఉన్నాయి. ఈ జెంటిల్ జెయింట్స్ ని కాపాడుకునేందుకు సమాజంలో ప్రతి ఒక్కరు పోరాడాలి అంటూ మహేష్ రాసుకొచ్చాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మలయాళ నటులు నిమిషా సజయన్, రోషన్ మథ్యూ, దివ్యేంద్ర భట్టాచార్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్‌కు ఎమ్మీ అవార్డు విన్నర్ రిచీ మెహతా దర్శకత్వం వహించాడు. అమెజాన్ ప్రైమ్ లో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఏనుగు దంతాల స్మగ్లింగ్‌తో పాటు, అడవుల్లో వన్య ప్రాణులపై దాడుల చేసే వారిపై ఈ సిరీస్ వచ్చింది. ఇక వారిని పట్టుకునేందుకు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులు, ఔఉక్ష కార్మికులు, లోకల్ పోలీసులు ఎం చేశారు అనేది ఈ సిరీస్ కథ.






# వస్తోన్న చారి 111

'వెన్నెల' కిశోర్ హీరోగా నటించిన చిత్రం 'చారి 111'. సంయుక్తా విశ్వనాథన్ కథానాయికగా, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. టీజీ కీర్తికుమార్ దర్శకత్వంలో అదితీ సోనీ నిర్మించిన ఈ చిత్రం మార్చి 1న విడుదలవుతోంది. అదితీ సోనీ మాట్లాడుతూ? నిర్మాతగా 'చారి 111' నా తొలి సినిమా. వైవిధ్యమైన కథతో తీసిన మంచి వినోదాత్మక చిత్రమిది. వెన్నెల కిశోర్ కామెడీని ప్రతి ఒక్కరు ఎంజాయ్ చేస్తారు' అన్నారు. మళ్ళీ మొదలైంది' సినిమా తర్వాత నేను చేసిన ద్వితీయ చిత్రం 'చారి 111'. ఇదొక స్పై యాక్షన్ కామెడీ జానర్ ఫిల్మ్ అన్నారు టీజీ కీర్తికుమార్. ఈ సినిమాలో ఒక్కటే పాట ఉంది. ఈ పాటని అద్భుతంగా రాయడానికి మూడు నెలల సమయం తీసుకున్నానని అన్నారు రామజోగయ్య శాస్త్రి. తెలుగులో నాకు తొలి చాన్స్ ఇచ్చిన యూనిట్‌కి థ్యాంక్స్ అన్నారు సంయుక్తా విశ్వనాథన్. ఈ సినిమాకు మ్యూజిక్ అందించడం హ్యాపీగా ఉందని అన్నారు సైమన్ కె. కింగ్.




# హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి కాంబినేషన్

## నేడు టైటిల్ ప్రకటించనున్న మూవీ టీమ్

హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి కాంబినేషన్‌లో వచ్చిన 'రాజ రాజ చోర' చిత్రం నవ్వుల వర్షం కురిపించి.. బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఈ కాంబినేషన్ మరోసారి రిపీట్ కాబోతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించబోయే కొత్త చిత్రం కోసం వీరు మళ్లీ కలిశారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ చిత్రాన్ని ప్రొడక్షన్ నెం 32గా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అఫీషియల్‌గా అనౌన్స్ చేస్తూ.. తాజాగా ఓ పోస్టర్ వదిలారు. ఈ అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా ఫన్ జనరేట్ చేస్తోంది. ఈ సినిమా టైటిల్‌ని గురువారం శ్రీవిష్ణు పుట్టినరోజు సందర్భంగా ప్రకటించనున్నారు. దానికి నామకరణం ఈవెంట్ అని పేరు పెట్టారు. ఇది అచ్చతెలుగు సినిమా అని చెప్పడమే దీని ఉద్దేశం. పోస్టర్ సూచించినట్లుగా ఈ కొత్త చిత్రం బిగ్గర్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని మేకర్స్ చెబుతున్నారు. సూపర్ హిట్ 'రాజ రాజ చోర'తో ఆకట్టుకున్న హసిత్ గోలి.. శ్రీవిష్ణును హిలేరియస్ పాత్రలో ప్రజెంట్ చేయడానికి మరొక వినోదాత్మక, విన్నింగ్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. మరోవైపు, శ్రీవిష్ణు తన గత చిత్రం 'సామజవరగమన' బ్లాక్‌బస్టర్ సక్సెస్‌తో టాప్ ఫామ్‌లో వున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే ఈ చిత్రం.. మరోసారి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తుందని నిర్మాణ సంస్థ భావిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను గురువారం వెల్లడించనున్నారు.






# పుష్ప-2 కోసం భారీగా ఖర్చు

ప్రస్తుతం ఇండియాలో మోస్ట్ అవైటెడ్ మూవీ ఏదైనా ఉందా? అంటే అది పుష్ప-2 అనే చెప్పాలి. లెక్కల మాస్టార్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్‌లో 2022 డిసెంబర్‌లో వచ్చిన పుష్ప సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తగ్గేదేలే.. అంటూ బన్నీ చెప్పిన డైలాగ్ దేశవ్యాప్తంగా సినీ అభిమానులకు తెగ నచ్చేసింది. ఈ సినిమా సెకండ్ పార్ట్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడి యాలో వైరల్ అవుతుంది. ఈ మూవీలో ఇంటర్వెల్ సీన్ గంగమ్మ జాతర బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఇంటర్వెల్ సీన్ కోసమే మేకర్స్ రూ.50 కోట్లు ఖర్చుపెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. గంగమ్మ జాతర సీక్వెన్స్ దాదాపు 25 నిమిషాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. దీంతో మూవీ ఎంత గ్రాం డ్‌గా ఉంటుందోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చిత్తూరు, తిరుపతిలోని ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనుండగా.. తిరుపతిలోని స్థానిక గంగమ్మ జాతరలోని సంప్రదాయాన్ని సుక్కు ఈ సినిమాలో చూపించనున్నాడు.

